## కాన్సర్ నిర్ధారణ పరీక్ష అంటే ఏమిటి?

కాన్సర్ నిర్ధారణ పరీక్షలతో కాన్సర్ మొదలయ్యే సంకేతాలను కనిపెట్టవచ్చు. ఈ పరీక్షల ద్వారా, కణాలలో మార్పులను కనుగొనవచ్చు లేదా భవిష్యత్తులో కాన్సర్ కు కారణమయ్యే మీ శరీరంలోని అంటు వ్యాధులను కనుగొనవచ్చు.

ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రేగు, రొమ్ము మరియు గర్భాశయ కాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలను కనుగొనడానికి మూడు జాతీయ కాన్సర్ నిర్ధారణ పథకాలను అందిస్తుంది. కాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే బతికే అవకాశాలు ఎక్కువ.

**మీకు ఆకుపచ్చ లేదా నీలం రంగు మెడికేర్ కార్డ్ ఉంటే కాన్సర్ నిర్ధారణ పథకాలు ఉచితం**. మీకు మెడికేర్ కార్డ్ లేకపోతే, పరీక్షలకు ఎంత ఖర్చవుతుందనే దాని గురించి మీ వైద్యునితో మాట్లాడండి.

## కాన్సర్ నిర్ధారణ పరీక్షలు మీ జీవితాన్ని కాపాడతాయి.

మీకు ప్రేగు, రొమ్ము లేదా గర్భాశయ కాన్సర్ నిర్ధారణ గురించి మరింత సమాచారం కావాలనుకుంటే, సంప్రదించండి

- cancersa.org.au
- breastscreen.sa.gov.au
- wellbeingsa.sa.gov.au/cervicalscreening

క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత మీకు మద్దతు కావాలంటే, **క్యాన్సర్ కౌన్సిల్ SA** ను **13 11 20** పై సంప్రదించండి.



ఈ కరపత్రం వెల్‌బీయింగ్ SA, బ్రెస్ట్‌స్క్రీన్ SA మరియు కాన్సర్ కౌన్సిల్ SA ద్వారా అభివృద్ధి చేయబడింది.

ఈ కరపత్రం మొదట 'CALD మహిళా కాన్సర్ నిర్ధారణ అంబాసిడర్స్ ప్రాజెక్ట్' సమయంలో, 2017లో తయారు చేయబడింది.

Cancer Council SA

కాన్సర్ గురించి ఉచిత* మరియు రహస్య సమాచారం మరియు మద్దతు కోసం, సోమవారం నుండి శుక్రవారం వరకు 9.00 am - 5.00 pm:

- కాన్సర్ కౌన్సిల్ ని**13 11 20**పై సంప్రదించండి
- **cancersa.org.au** ను ఆన్లైనులో సంప్రదించండి
- ఈమెయిలు **askanurse@cancersa.org.au**

ఉచిత* అనువాదకుల సేవ **131 450**లో అందుబాటులో ఉంది.

* లోకల్ కాల్ ఖర్చు

డిసెంబర్ 2022లో సమీక్షించబడినది



Cancer Council SA

# కాన్సర్ నిర్ధారణ

## కాన్సర్ ను ముందుగానే ఎలా కనుక్కోవచ్చు



క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం.

సమాచారం మరియు మద్దతు

**13 11 20**

**cancersa.org.au**




# ప్రేగు కాన్సర్ నిర్ధారణ

## ప్రేగు కాన్సర్ తరచుగా ఎటువంటి లక్షణాలు లేకుండా అభివృద్ధి చెందుతుంది. పేగు కాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే, బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

ప్రేగు కాన్సర్ నిర్ధారణలో నిశిత మల రక్త పరీక్ష (FOBT) చేయడం వుంటుంది. FOBT, మీ మలంలో కళ్ళకు కనిపించని రక్తం కోసం చూస్తుంది. రక్తం కనుగొనబడితే, దానికి కారణాన్ని కనుగొనడానికి మీకు తదుపరి పరీక్షలు అవసరం కావచ్చు.

ప్రతి రెండు సంవత్సరాలకు జాతీయ ప్రేగు క్యాన్సర్ నిర్ధారణ పథకం, 50-74 సంవత్సరాల వయస్సు గల ఆస్ట్రేలియన్లందరికీ ఉచిత FOBT కిట్‌ను పోస్ట్ చేస్తుంది.

### కాన్సర్ కౌన్సిల్ SA మీకు సిఫార్సు చేస్తోంది:

- మీరు 50 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నట్లయితే ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రేగు క్యాన్సర్ నిర్ధారణలో పాల్గొనండి.
- మీకు లక్షణాలు ఉంటే మీ వైద్యుని చూడండి. మీ పురీషనాళం నుండి రక్తస్రావమవటం, మీ ప్రేగులను ఖాళీ చేసిన తర్వాత టాయిలెట్‌లో లేదా టాయిలెట్ పేపర్‌పై రక్తం కనిపించడం లేదా వివరించలేని మలబద్ధకం లేదా అతిసారం వంటివి ఈ లక్షణాలలో ఉంటాయి.
- మీ కుటుంబ చరిత్రలో పేగు కాన్సర్ ఉంటే మీ వైద్యుని చూడండి.

**మీరు 50-74 సంవత్సరాల వయస్సు గలవారైతే, జాతీయ ప్రేగు కాన్సర్ నిర్ధారణ పథకం నుండి మీ FOBT కిట్ పోస్ట్‌లో వచ్చినప్పుడు పూర్తి చేసి తిరిగి ఇవ్వడం చాలా ముఖ్యం.**

**ncsr.gov.au** ని సందర్శించండి లేక జాతీయ కాన్సర్ నిర్ధారణ రిజిస్టర్‌ను **1800 627 701**పై సంప్రదించండి:

- జాతీయ ప్రేగు కాన్సర్ నిర్ధారణ పథకం మీకు ఉచిత FOBT కిట్‌ను ఎప్పుడు పంపుతుందో తెలుసుకోండి
- మీరు మీ FOBT కిట్‌ను పోగొట్టుకున్నట్లయితే లేదా పాడైపోయినట్లయితే లేదా దాని గడువు ముగిసినట్లయితే మారు పరీక్ష కోసం ఆర్డర్ చేయండి
- మీ భాషలో మరిన్ని వనరులను దిగుమతి చేసుకోండి.




# రొమ్ము కాన్సర్ నిర్ధారణ

## గుర్తించదగిన లక్షణాలు లేకుండా రొమ్ము కాన్సర్ అభివృద్ధి చెందుతుంది. రొమ్ము కాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే, బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

బ్రెస్ట్ స్క్రీన్ అనేది రొమ్ముల ఎక్స్-రే. క్రమబద్ధంగా రొమ్ము స్క్రీనింగ్ చేసుకుంటే, మీరు రొమ్ము కాన్సర్ బారిన పడకముందే, అది చిన్నగా, చికిత్స చేయడానికి వీలుగా ఉన్నప్పుడే కనుగొనవచ్చు. లక్షణాలు లేని మహిళల్లో రొమ్ము కాన్సర్‌ను కనుగొనడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉత్తమ పరీక్ష రొమ్ము నిర్ధారణ పరీక్ష.

### క్యాన్సర్ కౌన్సిల్ SA మరియు బ్రెస్ట్‌స్క్రీన్ SA మీకు సిఫార్సు చేస్తున్నాయి:


- మీరు 50 నుండి 74 సంవత్సరాల వయస్సు గలవారైతే బ్రెస్ట్‌స్క్రీన్ SAతో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక ఉచిత రొమ్ము నిర్ధారణ పరీక్ష చేయించుకోండి. మీ వయస్సు 40-49 లేదా 75 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నట్లయితే, మీరు కూడా ఉచితంగా రొమ్ము నిర్ధారణ పరీక్ష చేయించుకోవచ్చు.
- మీకు 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు వున్నా, లేదా మీరు సాధారణ రొమ్ము నిర్ధారణ పరీక్షలను చేయించుకున్నప్పటికీ, ఏవైనా మార్పుల కోసం మీ రొమ్ములను క్రమం తప్పకుండా తనిఖీ చేయించుకోండి.
- మీరు మీ రొమ్ములలో ఏవైనా మార్పులను గమనించినట్లయితే వీలైనంత త్వరగా మీ వైద్యుని చూడండి. మార్పులలో, మీ రొమ్ములో కణితి లేదా మీ రొమ్ముల పరిమాణం లేదా ఆకృతిలో మార్పు ఉండవచ్చు.
- మీ కుటుంబ చరిత్రలో రొమ్ము కాన్సర్ ఉంటే మీ వైద్యుని చూడండి.

**మీ ఉచిత రొమ్ము నిర్ధారణ పరీక్షను నమోదు చేసుకోవడానికి రొమ్ము స్క్రీన్ SAకి 13 20 50**కి సంప్రదించండి.

మీకు అనువాదకులు కావాలంటే, మీరు నియామక సమయం తీసుకొనేటప్పుడు వారికి చెప్పగలరు.

**breastscreen.sa.gov.au**సందర్శించండి:

- రొమ్ము స్క్రీన్ చేయించుకోవడానికి మరింత సమాచారం కోసం
- మీ భాషలో మరిన్ని వనరులు దిగుమతి చేసుకోవడానికి.



# గర్భాశయ కాన్సర్ నిర్ధారణ

## సాధారణ గర్భాశయ నిర్ధారణ పరీక్ష ద్వారా చాలా గర్భాశయ కాన్సర్‌లను నివారించవచ్చు.

మీరు గర్భాశయ నిర్ధారణ పరీక్ష చేయించుకోవడానికి ఇప్పుడు రెండు మార్గాలు ఉన్నాయి.

1. యోని నుండి మీ స్వంత కణాలను సేకరించేందుకు పొడవైన దూది అంకురాన్ని ఉపయోగించే స్వీయ-సేకరణ పరీక్ష. మీరు ఈ పరీక్షను, మీ వైద్యుని వైద్యశాలలో ఏకాంతంగా తీసుకోవచ్చు లేదా కొన్ని సందర్భాల్లో మీ వైద్యునితో ముందే ఏర్పాటు చేసుకున్నట్లయితే మీరు ఇంట్లోనే పరీక్ష చేసుకోవచ్చు.
2. వైద్యుడు లేదా పరిచారిక సేకరించిన నమూన కణాలు. ఇవి, స్పెక్యులమ్ ద్వారా గర్భాశయం నుండి సేకరించబడతాయి.

రెండు పద్ధతులు కూడా సురక్షితమైనవి మరియు ప్రభావవంతమైనవి. మీకు ఏ పద్ధతి సరైనదో మీ వైద్యుడు లేదా పరిచారికతో మాట్లాడండి.

మీ నియామకాన్ని నమోదు చేసుకున్నప్పుడు, మీరు ఈ క్రిందివాటిని పరిశీలించవచ్చు:

- వైద్యశాలలో స్వీయ సేకరణ అందుబాటులో ఉందో లేదో అడగండి
- ఎంత ఖర్చవుతుందో అడగండి
- మహిళా వైద్యురాలిని లేదా పరిచారికను అభ్యర్థించండి
- మీకు అవసరమైతే ఒక అనువాదకుని అభ్యర్థించండి
- రెట్టింపు సమయం గల నియామకాన్ని అభ్యర్థించండి.

### కాన్సర్ కౌన్సిల్ SA మరియు వెల్బీయింగ్ SA సిఫార్సు చేస్తున్నవి:

- 25-74 సంవత్సరాల వయస్సు గల గర్భాశయం ఉన్న స్త్రీలు మరియు వ్యక్తులు, ఎప్పుడైనా లైంగిక సంబంధం కలిగి ఉన్నవారు, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి గర్భాశయ నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలి.
- 12-13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు హ్యూమన్ పాపిల్లోమావైరస్ (HPV) టీకా వేసుకోవచ్చు. జాతీయ వ్యాధినిరోధక పథకం కింద, ఉన్నత పాఠశాలల్లో లేదా వైద్యశాలలో టీకా ఉచితంగా అందించబడుతుంది.
- మీకు అసాధారణ రక్తస్రావం లేదా లైంగిక సమయంలో నొప్పి వంటి ఏవైనా లక్షణాలు ఉంటే మీరు మీ వైద్యుడిని చూడండి.

**wellbeingsa.sa.gov.au/cervicalscreening**ని సందర్శించండి లేదా **cancersa.org.au**లో మరింత సమాచారం కోసం గర్భాశయ కాన్సర్‌ను ముందుగానే కనుగొనడం కోసం శోధించండి.